## 104. శ్రీరామ నామమే

**పల్లవి :**

శ్రీరామ నామమే జిహ్వకు స్థిరమై యున్నది
శ్రీరాముల కరుణయే లక్ష్మీకరమై యున్నది ॥

**చరణములు :**

1. ఘోరమైన పాతకములు గొట్టేనన్నది మమ్ము
జేరకుండ నాపదలను చెండేనన్నది ॥ శ్రీరామ ॥

2. దారి తెలియని యమదూతల తరిమేనన్నది
శ్రీమన్నారాయణ దాసులకు చెలువైయున్నది ॥ శ్రీరామ ॥

3. మాయావాదుల పొందు మానుమన్నది - యీ
కాయ మస్థిరమని తలపోయుచున్నది ॥ శ్రీరామ ॥

4. వదలని దుర్విషయ వాంఛ వదలమన్నది - నా
మదిలో హరి భజన సంపత్కరమైయున్నది ॥ శ్రీరామ ॥

5. ముక్తి మార్గమునకిది మూలమన్నది - వి
రక్తుడు భద్రాచల రామదాసు డన్నది ॥ శ్రీరామ ॥

# 104. అఠాణా రాగం - ఆది తాళం (తిస్రగతి)

29వ మేళకర్త ధీరశంకరాభరణం జన్యం - సరిమపనిస - సనిసపదాపమగమరిస

**పల్లవి :**

పా , మ గ మ పా ప పా , । ప ద ని ప ని ని । ప మ పా ప ప ॥
శ్రీ . రా . మ నా మ మే . । జి . హ్వాకుస్థి ర । మై . యు న్న ది ॥

మ ప సా స స ని రి స స ని దా । పా ద ని స రి । స ని పా ని ని ప మ ॥
శ్రీ . రాము ల క రు ణ యే . . । ల క్ష్మీ . క ర । మై . . యు . న్న ది ॥

2. పా మ గ మా పా ప పా , । ప ద ని ప ని ప । ని ని ప మ ప ప ॥
శ్రీ రా . మ నా మ మే . । జి . హ్వాకుస్థి ర । మై . యు . న్న ది ॥

మ ప సా స స ని రి స స ని దా । పా ద ని స రి । స ని పా ని ని ప మ ॥
శ్రీ . రాము ల క రు ణ యే . . । ల క్ష్మీ . క ర । మై . . యు . న్న ది ॥

॥ శ్రీరామ ॥

**చరణములు :**

1. పా ప మ గ మ పా ప ప ప ప । ప ద ని ప ని ని । ప మా పా ప ॥
ఘోర మై . న పా త క ములు । గొ . ట్టే . న . । న్న ది మమ్ము ॥

మ ప రి సా స ని రి స ని ద ద । ప ద ని రి స ని । పా ని ని ప మ ॥
జే . ర కుండ ఆ . ప ద ల ను । చెం . డే . న . । . . . న్న ది ॥

॥ శ్రీరామ ॥

2. ప ప మ గ మా ప ప ప పా ప । ప ద ని పా ప । ని ని ప మ పా ॥
వ ద ల ని దు ర్విషయవాంఛ । వ ద ల మ న్న । ది . . . నా ॥

మ ప సా స స ని రి స దా , । ద ప ద ని సా , రి । స ని పా ని ని ప మ ॥
మ ది లో హ రి భ జ న సం . । ప . త్క ర మై . । యు . . . న్న ది ॥

॥ శ్రీరామ ॥

3. పా ప మ గ మ ప ప ప ప పా । ప ద ని పా ప । ద నీ ప , మ ॥
ముక్తి మా . . ర్గ మున కి ది । మూ . ల మ న్న । ది . . . వి ॥

పా సా సా ని రీ సని దా । పా ద నీ సరి । సనిపా ని ని ప మ ॥
ర క్షు డు భ ద్రాచ . ల । రా మదాసు . । డ . . . . న్న ది ॥
॥ శ్రీరామ ॥

(మిగిలిన చరణములు పైదానివలె పాడుకోదగును)